# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
శనివారం, మే 18, 2024
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## వచ్చే రెండు వారాలు భారీ వర్షాలు!

### దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో వానలు: ఐఎండీ

### కోస్తాంధ్ర, తెలంగాణల్లో తేలికపాటి వర్షాలు

రానున్న రెండు వారాల్లో దేశవ్యాప్తంగా ఓ మోస్తరు, భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. ఇప్పటికే దేశంలోని పలు ప్రాంతాల్లో రెండు రోజులుగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. నైరుతి రుతుపవనాలు ఈ నెల 19 నాటికే దక్షిణ అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలు, నికోబార్ దీవుల్లోకి ప్రవేశించే అవకాశం ఉందని ఐఎండీ ఇటీవలే తెలిపింది. తుఫాను వాతావరణ ప్రభావంతో తమిళనాడు, పుదుచ్చేరి, కరైకాల్, కేరళ, లక్షద్వీప్, దక్షిణ కర్ణాటకలో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. దీని ప్రభావంతో రానున్న ఏడు రోజుల్లో కోస్తాంధ్ర, యానాం, తెలంగాణ, రాయలసీమల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

### ముఖ్యమంత్రి అధికారులకు దిశా నిర్దేశం


# ఆగస్టు 15లోపు రైతుల రుణమాఫీ చెయ్యాలి

## భూముల ధరలపై అధ్యయనం

### క్షేత్ర స్థాయిలో పరిశీలించనున్న రిజిస్ట్రేషన్లు - స్టాంపుల శాఖ

### సాగు భూములు.. స్థలాల రిజిస్ట్రేషన్ ఫీజు పెంపునకు కసరత్తు

**హైదరాబాద్:** వ్యవసాయ భూములు, స్థలాల రిజిస్ట్రేషన్ల ఫీజు పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. రాబడులు పెంచుకునే క్రమంలో సర్కారు రిజిస్ట్రేషన్లు- స్టాంపుల శాఖపై దృష్టి సారించింది. ప్రభుత్వ ఖజానాకు కీలకమైన ఆదాయ వనరుల్లో ఒకటి భూముల రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే రాబడి. రాష్ట్రంలో 2021 జులై తరువాత ఛార్జీలను సవరించలేదు. 2022లో స్టాంపు డ్యూటీని మాత్రమే సవరించారు. ఈ క్రమంలో రాష్ట్రంలో భూముల మార్కెట్ ధరల పెంపు, రాబడిపై ప్రభుత్వం రిజిస్ట్రేషన్లు- స్టాంపుల శాఖకు లక్ష్యాన్ని నిర్దేశించింది. ప్రభుత్వం అంచనా వేస్తున్న రాబడిని శాఖ చేరుకోవడం లేదని, ఈ ఆర్థిక సంవత్సరంలో మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ముఖ్యమంత్రి తాజాగా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మార్కెట్ పరిస్థితులపై అధ్యయనం చేపట్టాలని ఆదేశించడంతో క్షేత్రస్థాయి పరిశీలనకు ఆ శాఖ సిద్ధమవుతోంది.



#### 77 శాతమే రాబడి రావడంతో...

2023-24 ఆర్థిక సంవత్సరంలో రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖ ద్వారా ఖజానాకు రూ.18,500 కోట్ల రాబడి సాధించాలనేది లక్ష్యం. భూ లావాదేవీలతో రూ.14,295 కోట్లు మాత్రమే (77 శాతం) సమకూరాయి. దానిపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మార్కెట్‌లో భూముల ధరలను అధ్యయనం చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ, వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్ల ఫీజుల పెంపుపై కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. వివిధ ప్రాంతాల్లో సాగు, సాగేతర భూములకు ప్రస్తుతం వాస్తవంగా ఉన్న విలువ, ఎంత మేరకు పెంచడానికి వీలున్నదనే విషయాలపై సమగ్రంగా అధ్యయనం చేయనున్నారు. అపార్టుమెంట్లు, నివాస గృహాలకు సంబంధించి ఇప్పుడు వసూలు చేస్తున్న ధరలు, మార్కెట్లో వాస్తవంగా ఉన్న విలువను కూడా పరిశీలించనున్నారు. వీటన్నింటిపై అధ్యయనం పూర్తి చేసిన తరువాత రిజిస్ట్రేషన్లు- స్టాంపుల శాఖ ఒక ప్రతిపాదనను ప్రభుత్వానికి అందజేయనుంది. స్టాంపు డ్యూటీ సవరణపైనా ప్రభుత్వం దృష్టిసారించిన నేపథ్యంలో ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేయనున్నట్లు సమాచారం.

#### ప్రస్తుతం అమల్లో ఉన్న ఫీజులు ఇలా

ఉమ్మడి ఏపీలో 2013లో చివరి సారి ఫీజుల పెంపు జరిగింది. దాని ప్రకారం మార్కెట్ విలువపై రిజిస్ట్రేషన్ ఫీజు 6 శాతంగా ఉండేది. తెలంగాణ ఏర్పాటయ్యాక ఫీజులను 2021లో సవరించారు. స్టాంపు డ్యూటీ 5.5 శాతం, ట్రాన్స్‌ఫర్ డ్యూటీ 0.5, రిజిస్ట్రేషన్ ఛార్జీలు 1.5 శాతం కలిపి రిజిస్ట్రేషన్ ఫీజు మార్కెట్ విలువలో 7.5 శాతంగా ఉంది. వ్యవసాయ భూములకు ఎకరాకు కనీస ధర రూ.75 వేలు, ఖాళీ స్థలాలకు చ.గజం చొప్పున, నివాసాలకు చ.అడుగు చొప్పున కనీస ధర నిర్ణయించి మార్కెట్ విలువ పెంచారు.

#### రూ.5 వేల కోట్లకు పైగా.. రాబడి అంచనాలు!

2020-21లో భూముల రిజిస్ట్రేషన్ల ద్వారా రూ.5,260 కోట్ల రాబడి లభించింది. 2021 జులైలో మార్కెట్ ధరల సవరణతో 2021-22లో రూ.12,370 కోట్లకు - 2లో

## రాష్ట్ర ఆదాయ పెంపు ప్రత్యామ్నాయాలు..

### నేడు పలు కీలక అంశాలపై చర్చించనున్న క్యాబినెట్

**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం శనివారం భేటీ కానుంది. చివరగా మార్చి 12న రాష్ట్ర క్యాబినెట్ సమావేశమైంది. శనివారం నాటి సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనుంది. కోడ్ అమల్లో ఉండడంతో మంత్రివర్గ భేటీ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం.. తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్‌రాజ్‌కు లేఖ రాసింది. ఆయన దానిని కేంద్ర ఎన్నికల సంఘానికి పంపారు. అనుమతి వచ్చే అవకాశాలున్నాయి. రాష్ట్ర పునర్విభజన జరిగి వచ్చే జూన్ 2 నాటికి పదేళ్లు పూర్తవుతుంది. పునర్విభజన చట్టానికి సంబంధించి ఇంకా పెండింగ్‌లో ఉన్నవి, తెలంగాణ, ఏపీ మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్నారు. ఆగస్టు 15లోపు రైతుల రుణమాఫీ చేసి తీరాలని సీఎం ఇప్పటికే అధికారులను ఆదేశించడంతో.. ఇందుకు అవసరమైన నిధుల సమీకరణపై చర్చిస్తారు. ధాన్యం కొనుగోళ్ల పురోగతి, వచ్చే ఖరీఫ్ పంటల ప్రణాళిక, రాష్ట్ర ఆదాయం పెంచుకునే దిశగా వనరుల సమీకరణ, ఆదాయ పెంపు ప్రత్యామ్నాయాలు కూడా చర్చకు వస్తాయి. మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల రిపేర్లకు సంబంధించి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇటీవలే మధ్యంతర నివేదికను సమర్పించింది. నివేదికలోని సిఫార్సులు, తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై ఈ సమావేశంలో సమీక్షించాలని సీఎం నిర్ణయించారు. పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌ల పంపిణీ తదితర అంశాలపైనా చర్చించనున్నారు.



### మేడిగడ్డ రిపేర్లపై నేడు సీఎం నిర్ణయం!

అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులకు ఆమోదముద్ర వేయనున్న మంత్రివర్గం

మేడిగడ్డ 7వ బ్లాక్‌లో గేట్ ఎత్తివేత

2లో



## 'మహాలక్ష్మి'తో మెట్రోకు దెబ్బ!

### ఎన్నికల కోసం ఖజానాను ఖాళీ చేసే హక్కు ఎవరికీ లేదు: మోదీ

**న్యూఢిల్లీ, మే 17:** "బస్సు ప్రయాణాన్ని (మహిళలకు) ఉచితం చేశారు. మెట్రోను ఖాళీ చేశారు. మరిప్పుడు మెట్రో ఎలా నడుస్తుంది? దేశం ఎలా ముందుకు సాగుతుంది?" ..అంటూ ప్రధాని మోదీ కర్ణాటక, తెలంగాణలో అమలవుతున్న 'మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం' పథకంపై పరోక్ష విమర్శలు చేశారు! ఈ పథకం వల్ల ట్రాఫిక్‌కు, పర్యావరణానికీ ఇబ్బందులు కలుగుతాయని వ్యాఖ్యానించారు. అసలు.. ఎన్నికల కోసం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసే హక్కు ఎవ్వరికీ లేదని ఆయన తేల్చిచెప్పారు. రేవంత్ సర్కారు 'మహాలక్ష్మి' పేరిట ప్రవేశపెట్టిన ఈ పథకం వల్ల హైదరాబాద్ మెట్రోకు నష్టాలు వస్తున్నందున 2026 తర్వాత మెట్రోను విక్రయించే యోచన ఉందని ఎల్ అండ్ టీ ప్రెసిడెంట్ శంకర్ రామన్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్న సంగతి తెలిసిందే. 'ఇండియా టుడే' ప్రతినిధి ప్రధాని మోదీని ఇంటర్వ్యూ చేసినప్పుడు ఈ అంశాన్ని ప్రస్తావనకు తేగా.. "ఒక నగరంలో మెట్రో రైళ్లు అందుబాటులోకి తెస్తారు. అంతలోనే.. ఎన్నికల్లో గెలవడం కోసం మహిళలకు ఉచిత బస్సు పథకం హామీ ఇస్తారు. అంటే.. మెట్రో ప్రయాణికుల్లో 50 శాతాన్ని తగ్గించేసినట్టే" అని మోదీ వ్యాఖ్యానించారు. ఢిల్లీలో ఈ పథకాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ సర్కారు 2019 నుంచి అమలుచేస్తోంది. అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా.. ఎన్నికల సందర్భంగా టీడీపీ ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీల్లోని 'మహాశక్తి' కింద ఈ పథకం కూడా ఉండడం గమనార్హం.



## స్థిరాస్తి రంగానికి ప్రభుత్వం తోడ్పాటు

### మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్:** ప్రతి పౌరుడు లబ్ధి పొందేలా తమ ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలు ఉంటాయని తెలంగాణ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. దీర్ఘకాలిక వ్యూహాలతో ముందుకెళ్తున్నామని చెప్పారు. నిర్మాణ రంగంలో హరిత భవనాలు పర్యావరణ పరిరక్షణకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. నగరంలోని హైటెక్స్‌లో గ్రీన్ బిల్డింగ్ ప్రాపర్టీ షోను మరో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. "40 శాతం విద్యుత్‌ను నిర్మాణ రంగం వినియోగిస్తోంది. కర్బన ఉద్గారాలు సైతం వెలువడుతున్నాయి. హరిత భవనాల గురించి కొనుగోలుదారులకు నిర్మాణ సంస్థలు అవగాహన కల్పించాలి. 2003లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వీటి నిర్మాణం ప్రారంభమైంది. ప్లాస్టిక్ వినియోగంపై కేంద్రంలోని అప్పటి మన్మోహన్‌సింగ్ సర్కారు కఠిన చట్టాలను తీసుకొచ్చింది. గతంలో పౌర సరఫరాల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ఆకస్మిక తనిఖీలు చేశాను. కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. మా ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. ఐటీ రంగంలో రూ.వేలకోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. దీనివల్ల ఉద్యోగాలతో పాటు పరోక్షంగా ఎన్నో అవకాశాలు లభిస్తాయి. సులభతర వాణిజ్య విధానానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. పెట్టుబడిదారులు, నిర్మాణ సంస్థలు, స్థిరాస్తి రంగానికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుంది" అని శ్రీధర్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిభవ్ 8 సార్లు చెంపపై కొట్టాడు

### ఛాతి, కడుపులో బలంగా తన్నాడు.. బొక్కలు విరగొడతానన్నాడు

### ఫిర్యాదులో స్వాతి మాలివాల్ ఆరోపణలు



**న్యూఢిల్లీ, మే 17:** ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్‌కుమార్ 7-8 సార్లు తనను చెంపపై బలంగా కొట్టాడని ఆప్ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మాలివాల్ ఆరోపించారు. అకారణంగా తనపై దాడి చేశారని తెలిపారు. "సీఎం కేజ్రీవాల్‌ను కలిసేందుకు ఆయన ఇంటికి వెళ్లి కూర్చున్న నా దగ్గరకొచ్చిన బిభవ్.. ఒక్కసారిగా దాడికి దిగాడు. 7-8 సార్లు చెంపపై కొట్టాడు. ఛాతి, కడుపుపై కాలితో తన్నాడు. ఏం జరుగుతుందో అర్థం కాక నేను షాక్‌కు గురయ్యా. సాయం కోసం అరిచా. కానీ, ఎవ్వరూ రాలేదు. పరిగెడుతుంటే నా చొక్కా పట్టుకొని వెనక్కి లాగాడు. తల వెళ్లి టేబుల్‌కి తగిలింది. సున్నితమైన శరీర భాగాలపై పలు మార్లు కొట్టాడు. ఛాతీ, పొట్టపైనా కొట్టాడు. నెలసరి సమయమని, వదిలిపెట్టమని వేడుకున్నా వినిపించుకోలేదు" అని ఢిల్లీ మహిళా కమిషన్ మాజీ చీఫ్ కూడా అయిన స్వాతి మాలివాల్ పోలీసులకు చేసిన ఫిర్యాదులో వివరించారు. "నీ ఇష్టం వచ్చింది చేసుకో. మాకేం కాదు. నీ బొక్కలు విరగ్గొట్టి, పాతిపెడతాం. ఆ ప్రాంతాన్ని ఎవ్వరూ కనిపెట్టలేరు" అని బిభవ్‌కుమార్ బెదిరించినట్లు ఫిర్యాదులో ఆరోపించారు.

## త్వరలో గ్రూప్-4 మెరిట్ జాబితా

### ధ్రువీకరణ పత్రాలన్నీ సిద్ధం చేసుకోవాలి: టీఎస్‌పీఎస్సీ

**హైదరాబాద్:** రాష్ట్రంలో 8,180 గ్రూప్-4 పోస్టుల భర్తీ ప్రక్రియలో కీలకమైన ధ్రువీకరణ పత్రాల పరిశీలన త్వరలో ప్రారంభం కానుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 9న జనరల్ ర్యాంకుల జాబితాను ప్రకటించిన టీఎస్‌పీఎస్సీ.. త్వరలోనే ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు 1:3 నిష్పత్తిలో (దివ్యాంగ కేటగిరీలో 1:5) మెరిట్ జాబితాను ప్రకటిస్తామని వెల్లడించింది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. పరిశీలన కోసం అవసరమైన పత్రాలన్నీ సిద్ధం చేసుకోవాలని అభ్యర్థులకు సూచించారు. కులధ్రువీకరణ, బీసీ నాన్ క్రీమీలేయర్, దివ్యాంగ ధ్రువీకరణ పత్రాలు, ఒకటో తరగతి నుంచి ఏడో తరగతి వరకు స్టడీ/నివాస ధ్రువీకరణ పత్రం, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 2021-22 ఏడాదికి ఈడబ్ల్యూఎస్ ధ్రువీకరణ పత్రంతోపాటు అవసరమైన పత్రాలన్నీ దగ్గర ఉంచుకోవాలన్నారు. ధ్రువీకరణ పత్రాల పరిశీలన సమయంలో తప్పనిసరి పత్రాలన్నీ సమర్పించాల్సి ఉంటుందని.. అభ్యర్థులకు అదనపు గడువు ఇవ్వబోమని స్పష్టంచేశారు.



#### రాష్ట్ర స్థాయిలోనా.. జిల్లా స్థాయిలోనా..:

ధ్రువీకరణ పత్రాల పరిశీలన జిల్లా స్థాయిలో చేయాలా? లేదా రాష్ట్ర స్థాయిలో చేయాలా? అనే విషయమై టీఎస్‌పీఎస్సీ సమాలోచనలు చేస్తోంది. 1:3 నిష్పత్తిలో మెరిట్ జాబితాలో కనీసం 25 వేలకు పైగా అభ్యర్థులు ఉంటారు. రాష్ట్ర స్థాయిలో పరిశీలనకు చాలా సమయం పట్టే అవకాశముంది. అయితే, జిల్లా స్థాయిలో పరిశీలన బాధ్యతలు అప్పగిస్తే పొరపాట్లు జరిగితే అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందని కమిషన్ ఆలోచిస్తోంది. కొంత ఆలస్యమైనా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర స్థాయిలో పరిశీలన చేస్తేనే బాగుంటుందని.. అవసరమైన సిబ్బందిని ఇతర విభాగాల నుంచి డిప్యుటేషన్‌పై తీసుకోవాలని అనుకుంటోంది.

## స్థానిక ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలి

లేకపోతే కేంద్రం నిధులు దారిమళ్లే చాన్స్

బీజేపీతోనే పంచాయతీల ప్రగతి: సంజయ్

వెంకట్రామిరెడ్డిని అనర్హుడిగా ప్రకటించండి

సీఈవో వికాసరాజ్‌కు రఘునందన్ విజ్ఞప్తి



## తెలంగాణ ఈఏపీ సెట్ ఫలితాలు నేడే

**హైదరాబాద్:** ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఎప్‌సెట్ ఫలితాలు శనివారం ఉదయం 11 గంటలకు విడుదల కానున్నాయి. విద్యాశాఖ ముఖ్య కార్య దర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి జేఎన్టీయూహెచ్‌లో ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈ మేరకు ఎప్‌సెట్ కన్వీనర్ డీన్‌కుమార్, కో కన్వీనర్ విజయ్‌కు మార్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# 'అమ్మ' అంతిమయాత్ర అయినా.. ఆస్తి పంచాకే!



**నేరేడుచర్ల:** 'అమ్మ' అనే పదం అనిర్వచనీయం. నవమాసాలు మోసి, కని పెంచిన తల్లి రుణం తీర్చుకోలేనిది. ఎన్ని కష్టాలు ఎదురైనా దిగమింగుకొని బిడ్డలను పెంచుతుంది. వారు జీవితంలో ఎదుగుతుంటే అన్నీ మర్చిపోయి ఆనందిస్తుంది. అలాంటి తల్లులు కొందరు తమ పిల్లల తీరుతో జీవిత చరమాంకంలో తీవ్ర ఆవేదన పడుతున్నారు. కనీస అవసరాలు తీర్చని బిడ్డలు కొందరైతే.. 'అమ్మ' మృతదేహాన్ని పక్కనపెట్టుకొని ఆస్తి కోసం కొట్లాడుకునేవారే తప్ప గౌరవంగా ఆమెను సాగనంపాలన్న ఇంగితజ్ఞానం లేనివారు మరికొందరు. ఈ తరహా ఘటనే సూర్యాపేట జిల్లా కందులవారి గూడెంలో జరిగింది. ఆస్తి వివాదాలు ఓ కొలిక్కి రాకపోవడంతో కన్నతల్లి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించడానికి ఆమె బిడ్డలు మొండికేశారు. రెండు రోజులుగా ఆమె భౌతికాయాన్ని ఇంట్లోనే ఉంచేశారు.

వివరాల్లోకి వెళ్తే.. వేము లక్ష్మమ్మ (80) అనే వృద్ధురాలు అనారోగ్యంతో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందింది. ఆమెకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. ఆమె వద్ద రూ.21 లక్షల విలువైన ఆస్తి, 20 తులాల బంగారం ఉన్నాయి. ఒక కుమారుడు ఇదివరకే మరణించాడు. తల్లి మరణవార్త తెలుసుకున్న కుమార్తెలు, కోడలు, మరో కుమారుడు కందులవారి గూడెం చేరుకున్నారు. అంత్యక్రియల విషయం ఆలోచించకుండా ఆస్తి కోసం గొడవ పడ్డారు. గ్రామ పెద్దల దగ్గర పంచాయితీ పెట్టుకున్నారు. రెండ్రోజులుగా ఈ తంతు కొనసాగుతూనే ఉంది తప్ప.. ఓ కొలిక్కి రాలేదు. ఏకాభిప్రాయం కుదరకపోవడంతో అంత్యక్రియలు నిర్వహించకుండా మృతదేహాన్ని ఇంట్లోనే ఉంచేశారు. కన్నబిడ్డలే దహనసంస్కారాలు చేయకుండా తాత్సారం చేయడంపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# టీఎస్ స్థానంలో టీజీ

## పీఎసయూలు, ప్రభుత్వ సంస్థలు,ఏజెన్సీలు.. 'పేర్లు' మార్చుకోవాల్సిందే

**హైదరాబాద్, మే 17:** ఇప్పటిదాకా తెలంగాణ రాష్ట్ర అబ్రివియేషన్‌ను సూచించే 'టీఎస్' స్థానంలో 'టీజీ'ని వినియోగించేందుకు కేంద్రం అనుమతి లభించింది. గత మార్చి నెలలో వాహనాల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన అనుమతులు రాగా.. తాజాగా అన్ని ప్రభుత్వ వ్యవహారాల్లో టీఎసకు బదులుగా టీజీని వినియోగించేందుకు ఓకే చెప్పింది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ సంస్థలు, పీఎసయూలు, ఏజెన్సీల పేర్ల ముందు 'టీఎస'కు బదులు 'టీజీ' చేరనుంది. ఉదాహరణకు టీఎసపీసీఎస్సీ పేరు టీజీపీఎస్సీగా, టీఎసఎస్పీడీసీఎల్ పేరు టీజీఎస్పీడీసీఎల్‌గా, టీఎసఎన్పీడీసీఎల్ పేరు టీజీఎన్పీడీసీఎల్‌గా, టీఎసఆర్టీసీ పేరు టీజీఆర్టీసీగా మారిపోనున్నాయి. ప్రభుత్వ ఉత్తర్వుల నుంచి స్టేషనరీ మెటీరియల్ దాకా అన్ని చోట్ల 'టీజీ'నే ముద్రించనున్నారు. ఈ మేరకు అన్ని శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, కార్పొరేషన్ల చైర్మన్లు, ఎండీలకు ఆదేశాలు జారీ చేస్తూ సీఎస్ శాంతికుమారి శుక్రవారం ఒక సర్క్యులర్ జారీ చేశారు.

# ఔదార్యం చాటుకున్న ఘట్కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి..!



**వాయిస్ టుడే న్యూస్, మే 17 ఘట్కేసర్:** తరతరాలుగా మహిళా కేంద్రీకృతంగా నడుస్తున్న భారతీయ సమాజంలో మహిళా శక్తికి మరింత చేయూత నిచ్చే విధంగా ఆడబిడ్డల భవిష్యత్ కు భరోసా కల్పించే విధంగా మోడీ తెచ్చిన పథకం సుకన్య సమృద్ధి యోజన - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు ఘట్కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి, తన కుమార్తె జాస్య రెడ్డి జన్మదినం సందర్భంగా ఘట్కేసర్ మండల పరిధిలోని అర్హులైన 10 సంవత్సరాల లోపు బాలికలకి సొంత ఖర్చుతో సుకన్య సమృద్ధి యోజన ఖాతాలను అందించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆకాశంలో సగం అవకాశాల్లో సగం అన్నట్టుగా అన్ని రంగాల్లో దూసుకుపోతున్న మహిళా శక్తి ముఖ్యంగా రాబోయే యువతరం మహిళలు ఆర్థికంగా చేయితగా ఉండేందుకు వారి తల్లిదండ్రులు ఈ ఖాతాలలో సొమ్మును జమ చేయడం వల్ల మంచి వడ్డీ రేటుతో కూడిన రిటర్న్ మరియు వారి తల్లదండ్రులకు ఆదాయ పన్నుల్లో రాయితీలు లభించే అవకాశం వల్ల 18 సంవత్సరాలు నిండిన బాలికలు వారి భవిష్యత్ విద్యాభ్యాసం,వారి ఆసక్తి మేరకు వ్యాపారంలో పెట్టుబడి వంటి అవకాశాలు లభిస్తాయి అని,కావున ఈ యొక్క పథకాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకొని యువతుల ఆర్థిక భద్రతతో కూడిన బంగారు భవిష్యత్ ను అందించిన వారం అవుతామని ఆయన పేర్కొన్నారు.

# ఎంఎల్‌సి అభ్యర్థి మల్లన్నను గెలిపించాలి

## తొర్రూర్ మండల అధ్యక్షుడు మద్దెల సురేష్



**తొర్రూర్ మే 17 వాయిస్ టూడే:** పాలకుర్తి నియోజక వర్గం మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలుపుకు, సహకరించాలి. పట్టభద్రుల కు తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీ నాయకుల కు విజ్ఞప్తి ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యల పై పోరాడే వ్యక్తి,గత ప్రభుత్వం లో జరిగిన అరాచకల ను ఎప్పటి కప్పుడు ప్రజల ముందు నుంచి నిజమైన జర్నలిస్ట్ గా ప్రజల కు వివరించిన తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఖమ్మం, నల్గొండ,వరంగల్,కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ సి అభ్యర్థి గా నియమించడం చాల సంతోష కరమైన విషయం అని. దీని లో భాగం గానే ఈ నెల 27,న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల లో పాలకుర్తి నియోజక వర్గం ప్రతి గ్రామం లో ఉన్న పట్టభద్రులను గుర్తించి ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు కార్య కర్త సైనికుల పని చేస్తూ తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఎంఎల్ సి ఓట్లు వేసే విధం గా సహకరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుల కు,కార్య కర్తలకు తీన్మార్ మల్లన్న టీం తొర్రూర్ మండలం అధ్యక్షుడు మద్దెల సురేష్ పిలుపునిచ్చారు.

# మేడిగడ్డ రిపేర్లపై నేడు సీఎం నిర్ణయం!

**హైదరాబాద్, మహదేవపూర్ రూరల్, మే 17:** వానాకాలం లోపు కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు మరమ్మతులు చేయాలనే జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎసఏ) మధ్యంతర నివేదికపై శనివారం మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకోనున్నారు. కేంద్ర జల వనరులసంఘం (సీడబ్ల్యూసీ) మాజీ చైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలోని ఎన్‌డీఎసఏ నిపుణుల కమిటీ మూడు బ్యారేజీలకు వర్షాకాలం ప్రారంభానికి ముందు అత్యవసరంగా చేపట్టాల్సిన తాత్కాలిక మరమ్మతులు, తదుపరి అధ్యయనాలను సిఫారసు చేస్తూ గతంలో నివేదిక అందించింది. దీనిప్రకారం ఇప్పటికిప్పుడు మరమ్మతులు చేయడానికి రూ.100 కోట్ల దాకా అవుతుందని లెక్కలు కట్టారు. అయితే, నిధులు వెచ్చించినా మున్ముందు మేడిగడ్డ బ్యారేజీ



దెబ్బతినదని కచ్చితంగా చెప్పలేమంటూ ఇచ్చిన నివేదికల నేపథ్యంలో తదుపరి ఏం చర్యలు చేపట్టాలనే దానిపై మంత్రివర్గంలో నిర్ణయం తీసుకోనున్నారు. కాగా, మేడిగడ్డలో కుంగిన ఏడో బ్లాకుకు చెందిన ఒక గేటును నీటిపారుదల శాఖ అధికారులు శుక్రవారం పైకి ఎత్తారు. గత ఏడాది అక్టోబరు 21న 7వ బ్లాకులోని 20వ పిల్లర్ కుంగగా అప్పటి నుంచిబ్లాక్‌లోని గేట్లన్నీ మూసే ఉంచారు. బ్యారేజీలో మొత్తం 8 బ్లాకులకు 85 గేట్లున్నాయి. మిగిలిన అన్ని బ్లాకుల గేట్లను అప్పట్లోనే ఎత్తి నీటిని ఖాళీ చేశారు. ఏడో బ్లాకులోని గేట్లను ముట్టుకోలేదు. తాజాగా వానాకాలంలో మేడిగడ్డ గేట్లన్నీ ఎత్తి ఉంచాలని ఎన్‌డీఎసఏ నివేదిక ఇచ్చింది. దీంతో ఎస్ఈ కరుణాకర్ ఆధ్వర్యంలో ఏడో బ్లాకులోని ఒక గేటును ఎత్తారు. ఇదే బ్లాక్‌లోని మిగతా గేట్లను సైతం వారం రోజుల్లో ఎత్తే అవకాశం ఉంది. బ్యారేజీ ఎగువ, దిగువ భాగంలో వరద ప్రవాహానికి అడ్డంగా ఉన్న ఇసుక మేటలు తొలగింపును ముమ్మరం చేశారు.

# స్థానిక ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలి

**హైదరాబాద్, మే 17:** కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే నిధులు గ్రామ పంచాయతీలకు నేరుగా అందాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీని తప్పనిసరిగా గెలిపించాల్సిన అవసరం ఉందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెసను గెలిపిస్తే.. కేంద్రం గ్రామ పంచాయతీలకు విడుదల చేసే నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించే ప్రమాదం ఉందని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6 గ్యారెంటీల అమలుపై కాంగ్రెస్ ప్రజలను అడుగడుగునా మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వంద రోజుల్లోనే హామీలను అమలు చేస్తామని చెప్పి.. మాట తప్పిందని విమర్శించారు. నిన్నటి దాకా పార్లమెంట్ ఎన్నికల సాకు చూపి దాటవేత ధోరణిని ప్రదర్శించిందని, ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల పేరుతో మరోసారి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తోందని అన్నారు. 6 గ్యారెంటీల అమలుకు ఎన్ని నిధులు అవసరం..? విధివిధానాలేమిటి..? అనే దానిపై నేటికీ కసరత్తు చేయకుండా కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తోందని మండిపడ్డారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం పోరు బాట చేపట్టాలని కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ నేతలకు సంజయ్ పిలుపునిచ్చారు. శనివారం వడ్ల కళ్లాలను సందర్శించాలని, 20న తహశీల్దార్లు, కలెక్టర్లకు వినతి పత్రాలు అందించాలని, 21న అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో దీక్షలు చేపట్టాలని కోరారు.

### వెంకట్రామిరెడ్డిపై సీఈవోకు ఫిర్యాదు

పార్లమెంటు ఎన్నికల సందర్భంగా మెదక్ పరిధిలోని 27 పోలింగ్ బూత్‌ల పరిధిలో పంపిణీ చేసేందుకు తెచ్చిన రూ.84 లక్షలు ఒకే కారులో దొరికాయని.. అవి బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డివేనని బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు ఆరోపించారు. ఆయన్ను అనర్హుడిగా ప్రకటించాలని శుక్రవారం బీఆర్‌కేఆర్ భవన్‌లో సీఈవో వికాసరాజ్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం రఘునందన్‌రావు మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి తరఫున ఆ పార్టీ ముఖ్య నేత హరీశ్ రావు, మరో ఆరుగురు ఎమ్మెల్యేలు డబ్బులు పంపిణీ చేశారని ఆరోపించారు. పట్టుబడిన రూ.84 లక్షలు బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి సంబంధించినవే అయినా.. ఆ కేసులో ఆయనను ఏ-5గా చేర్చారని పేర్కొన్నారు. తన ఫిర్యాదుపై ఇక్కడి అధికారులు స్పందించకుంటే ఢిల్లీ వెళ్లి చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తానని రఘునందన్‌రావు వెల్లడించారు.

### ధాన్యం కొనుగోళ్లలో అంతులేని అవినీతి: ఏలేటి

ధాన్యం కొనుగోళ్లలో అంతులేని అవినీతి జరుగుతోందని, దీనికి బాధ్యత వహిస్తూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రాజీనామా చేయాలని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మిల్లర్లు విచ్చలవిడిగా దోపిడీ చేస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని నిలదీశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దళారులకు లబ్ధి చేకూరేలా కొంతమంది అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

# బోడుప్పల్ మేయర్‌పై అవిశ్వాస తీర్మానం..!

**వాయిస్ టుడే న్యూస్, మే 17 బోడుప్పల్:** మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో మేయర్, డిప్యూటీ మేయర్ లపై అవిశ్వాస తీర్మానం జరగనుందా..? బోడుప్పల్ మేయర్ పీఠం కాంగ్రెస్ వశం కానుందా..? తదుపరి మేయర్ తోటకూర అజయ్ యాదవ్..? అని అంటున్నారు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, శుక్రవారం బోడుప్పల్లో 28 మంది కార్పొరేటర్లకు గాను 21 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ కి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో 21 మంది కార్పొరేటర్ల బృందం నగర మేయర్, డిప్యూటీ మేయర్, పై అవిశ్వాస తీర్మాన నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోట కూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, బోడుప్పల్ ఫెడరేషన్ చైర్మన్ రాపోలు రాములు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.



# మహిళను బెదిరించి రాత్రి నుంచి ఉదయం వరకు వీడియోకాల్

## ఆపై బ్యాంకుకు పంపి రూ.60 లక్షలు బదిలీ చేయించుకున్న సైబర్ మోసగాడు

## ఫిర్యాదుతో సత్వరం స్పందించి సొమ్మును నిలిపివేయించిన సీఎస్‌బీ

**హైదరాబాద్:** ఆర్కిటెక్ట్ అయిన మహిళకు రాత్రి వేళ ఫోన్ చేసిన దుండగుడు మాయమాటలతో బెదిరించాడు. అనంతరం వీడియో కాల్ చేసి ఉదయం వరకు పోలీసు కేసుల పేరుతో భయపెడుతూనే ఉన్నాడు. తరువాత వీడియోకాల్‌లో మాట్లాడుతూనే ఆమెను బ్యాంకుకు పంపి రూ.60 లక్షలు బదిలీ చేయించుకున్నాడు. కానీ బాధితురాలు వెంటనే తేరుకొని ఫిర్యాదు చేయడంతో స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో(టీఎస్‌సీఎస్‌బీ) పోలీసులు డబ్బులు డ్రా కాకుండా నిలువరించారు. వివరాల్లోకి వెళితే.. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో నివసించే మహిళకు ఈ నెల 15న గుర్తుతెలియని వ్యక్తి నుంచి ఫోన్ వచ్చింది. మహారాష్ట్ర పోలీసుగా పరిచ



యం చేసుకొని.. మీరు మనీలాండరింగ్ కేసులో ఇరుక్కున్నారని, అరెస్టు వారెంట్ జారీ అయిందని ఆమెను బెదిరించాడు. భయాందోళనకు గురైన బాధితురాలు తనను కాపాడమని కోరారు. ఇదే ఆసరాగా స్కైప్‌లో వీడియోకాల్ చేసిన ఆగంతకుడు పలు విధాలుగా ఆమెను భయపెట్టాడు. వాష్‌రూంకు కూడా వెళ్లనీయకుండా మరుసటి రోజు ఉదయం బ్యాంకు తెరిచే సమయం వరకు వీడియోకాల్ ఆన్‌లోనే ఉంచేలా చేశాడు. ఆపై కేసును కొట్టేసేలా చేస్తానంటూ ఆమెను బ్యాంకుకు పంపించి పలు ఖాతాలకు రూ.60 లక్షలు బదిలీ చేయించుకున్నాడు. ఈ తతంగం ముగిసే వరకు కూడా వీడియోకాల్ కొనసాగిస్తూనే ఉండేలా ఒత్తిడి చేయడం గమనార్హం. కొంతసేపటికే తాను మోసపోయానని గ్రహించిన బాధితురాలు వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు ఇచ్చారు. అప్రమత్తమైన సీఎస్‌బీ బృందం ఆన్‌లైన్ లావాదేవీల వివరాల్ని సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (సీఎఫ్‌సీఎఫ్ఆర్ఎంఎస్)లో నమోదు చేయించారు. అలాగే ఎస్‌బీఐ ఖాతాలకు నగదు బదిలీ కావడంతో ఆ బ్యాంకు ప్రతినిధులనూ అప్రమత్తం చేశారు. ఈ ప్రక్రియనంతా గంటలోపే ముగించడంతో ఆయా ఖాతాల నుంచి నగదును ఎవరూ ఉపసంహరించకుండా నిలిపివేయించారు. దీంతో బాధితురాలు ఊపిరి పీల్చుకున్నారు. సైబర్ నేరస్థులు సొమ్ము కొట్టేసినా.. సత్వరం ఫిర్యాదు చేస్తే వెనక్కి తీసుకురావొచ్చని సీఎస్‌బీ మరోసారి నిరూపించింది. ఇటీవలే రూ.కోటి కొట్టేస్తే 25 నిమిషాల్లోనే స్పందించి నిందితులకు చేరకుండా ఆపివేయించిన ఘటన తెలిసిందే. ఈ సందర్భంగా సీఎస్‌బీ డైరెక్టర్ శిఖాగోయెల్.. ఎస్పై శిరీష, కానిస్టేబుళ్లు రెహమాన్, కృష్ణలను అభినందించారు. పోలీసులు లేదా ప్రభుత్వ సంస్థల ప్రతినిధులెవరూ వీడియోకాల్ లేదా స్కైప్ కాల్ చేసి డబ్బులు అడగరని, అలా ఎవరైనా ఫోన్ చేస్తే.. 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ఆమె ప్రజలకు సూచించారు.

# ఆగస్టు 15లోపు రైతుల రుణమాఫీ చెయ్యాలి

(మొదటి పేజీ తరువాయి)

చేరింది. ప్రస్తుతం రాష్ట్రంలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాల్లో బహిరంగ మార్కెట్లో భూముల ధరలు రూ.కోట్లలో పలుకుతున్నాయి. ప్రభుత్వ మార్కెట్ ధర మాత్రం ఆ స్థాయిలో ఉండటం లేదు. దీంతో పెద్ద ఎత్తున ప్రభుత్వం రాబడి కోల్పోతున్నదన్న చర్చ వినిపిస్తోంది. ఈ క్రమంలో ప్రభుత్వం మార్కెట్ విలువ సవరించడం ద్వారా ఖజానాకు రూ.5 వేల కోట్లకు పైగా రాబడి పెరగవచ్చని అంచనా వేస్తున్నారు.

# కేఏ పాల్‌పై కేసు నమోదు ..

**పంజాగుట్ట, మే 17:** ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్‌పై చీటింగ్ కేసు నమోదైంది. అసెంబ్లీ ఎన్నికల్లో తనకు ఎల్బీనగర్ టికెటిస్తానని చెప్పి కేఏ పాల్ రూ.56 లక్షలు తీసుకుని మోసం చేశారంటూ కిరణ్‌కుమార్ రెడ్డి అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైదరాబాద్ పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. రంగారెడ్డి జిల్లా జిల్లెలగూడకు చెందిన కిరణ్ కుమార్ రెడ్డి గతేడాది అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని భావించాడు. ఈ నేపథ్యంలో కేఏ పాల్‌ను సంప్రదించి ఎల్బీనగర్ టికెట్ ఇవ్వాలని కోరాడు. అయితే తనకు రూ.56 లక్షలు ఇవ్వాలని పాల్ అడగ్గా.. కిరణ్ ఆన్‌లైన్, ఇతర మార్గాల ద్వారా డబ్బు చెల్లించాడు. అయినా అసెంబ్లీ టికెట్ ఇవ్వలేదు. డబ్బులు కూడా తిరిగివ్వలేదు. పలుమార్లు సంప్రదించినా ఫలితం లేకపోవడంతో కిరణ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పాల్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# తుర్కయంజాల్‌లో డ్రైనేజీ బీటీ రోడ్డు పనులు ప్రారంభం



**ఇబ్రహీంపట్నం: మే17 (వాయిస్ టుడే)** తుర్కయంజాల్ మున్సిపాలిటీ 22వ వార్డు పరిధిలో గల సరస్వతి నగర్, ఇందిరమ్మ కాలనీల మధ్య గత10 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ప్రధాన మురుగు నీటి సమస్యను, స్థానిక ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్మన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి సహకారంతో ట్రాంక్ లైన్ (పైప్ లైన్)ఏర్పాటుకు పనులు ప్రారంభించారు. అలాగే ఎన్నో రోజుల నుండి పెండింగ్ లో ఉన్న సాగర్ హైవే కేబి ఫర్నిచర్ నుండి నవ భారత్ కాలనీ, రాజ్ రంజిత్ ప్రైమ్ హోమ్స్ కాలనీ మధ్య ఉన్న మట్టి రోడ్డులో బిటీ రోడ్డు పనులు ప్రారంభము చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగొంతుకై - మనస్తంభం

హైదరాబాద్
శనివారం, మే 18 , 2024



## శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో హుండీ లెక్కింపు

**వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు:** శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించిన దేవస్థానం ఈవో పి మోహన్ రెడ్డి.. పటాన్ చేరు మండలం రుద్రారం గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ గణేష్ దేవస్థానం యొక్క 61 రోజుల హుండీ ఆదాయము 14,03,425 అక్షరాల పధ్నలుగు లక్షల మూడు వేల నాలుగు వందల ఇరువది ఐదు రూపాయలు మాత్రమే. అదేవిధంగా అన్నదానం హుండీ ఆదాయం 1,01,466, అక్షరాల ఒక లక్ష ఒక వైయి నాలుగు వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే వచ్చిందని ఆలయ ఈవో P. మోహన్ రెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపును దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ V.శివరాజ్ మరియు పోలీసుల సమక్షంలో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుండీలో వచ్చిన ఆదాయాన్ని దేవాలయం అభివృద్ధికి ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను సమకూరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మల్లికార్జున్ రెడ్డి, ఈశ్వర్, సుధాకర్, అర్చకులు సంతోష్ శర్మ, సతీష్ శర్మ, అజయ్ శర్మ, జగదీశ్ స్వామి, గ్రామ పెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.


## బిఆర్ఎస్ కార్యకర్తల్లా పని చేసిన ప్రొఫెసర్లకు ఉన్నత పదవులు కేటాయించకూడదు

### ముఖ్యమంత్రికి ఓయూ విద్యార్థి నాయకుడు వలిగొండ నరసింహ విజ్ఞప్తి



**సికింద్రాబాద్, మే 17 (వాయిస్ టుడే ప్రతినిధి):** కెసిఆర్ ప్రభుత్వంలో బీఆర్ఎస్ కార్యకర్తల్లా పనిచేసిన పలువురు ప్రొఫెసర్లను యూనివర్సిటీ వీసి లుగా నియమించకూడదని ఓయూ విద్యార్థి నాయకుడు వలిగొండ నరసింహ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని విజ్ఞప్తి చేశారు. కెసిఆర్ వ్యక్తిగత ఆలోచన విధానానికి అనుగుణంగా, నైతిక విలువలు మరచి, స్వార్థంతో గులాబి గూటి కార్యకర్తల్లా పనిచేసిన ప్రొఫెసర్ లింబాద్రి, ప్రొఫెసర్ గంటా చక్రపాణి, ప్రొఫెసర్ వెంకటరమణ, ప్రొఫెసర్ రవీందర్, ప్రొఫెసర్ రమేష్ లాంటి వారు ప్రొఫెసర్లను పునర్ నియామకం చేయకుండా ఇంకా కొనసాగుతున్న వారిని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో విద్యా, వ్యవస్థ బలోపేతం కోసం పోరాడిన ప్రొఫెసర్ లను వైస్ ఛాన్సలర్లుగా , ఉన్నత విద్యలో అవకాశాలు కల్పించాలని కోరారు. కెసిఆర్ తన పదేళ్ల పాలనలో యూనివర్సిటీలను పూర్తిగా నిర్వీర్యం చేశాడని మండి పడ్డారు. కనీస సౌకర్యాలకు కూడా యూనివర్సిటీలు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీలో నిర్బంధాలు విధిస్తూ, ప్రశ్నించిన వారిపై కేసులు మోపారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో యూనివర్సిటీలో తిరిగి అభివృద్ధి, స్వేచ్ఛ వాయువులు వీస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ముఖ్యమంత్రికి ఎఐఎస్ఎఫ్ లేఖ


Peace Progress Scientific Socialism
AISF
ALL INDIA STUDENTS' FEDARATION
TELANGANA STATE COUNCIL
Amrutha Estate - 407, Himayathnagar, Hyderabad - 500 029
K. MANIKANTA REDDY B.Com LLB
State President
Cell: 75695 48477
PUTTA LAXMAN
State Secretary

**సికింద్రాబాద్, మే 17 (వాయిస్ టుడే ప్రతినిధి):** బి ఆర్ ఎస్ ప్రభుత్వం పాలించిన 10 సం. కాలంలో విద్యారంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందనీ, విద్యారంగాన్ని గాడిలో పెట్టడానికి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ కు విన్నపం చేస్తూ లేఖను విడుదల చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల బీఆర్ఎస్ పాలన విద్యా రంగాన్ని భ్రష్టు పట్టించిదని, తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్యా రంగం వరకు పూర్తిగా ప్రక్షాళన చేయాలనీ కోరారు. ముఖ్యంగా ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల ఫీజుల దోపిడీ అరికట్టాలనీ, ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా తయారు చేయాలనీ ధనదాహంతో విద్యార్థుల ప్రాణాలు బలిగొంటున్న కళాశాలల అనుమతులు రద్దు చేయాలనీ, ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో ఫీజులు నియంత్రించి, బి కేటాగిరి సీట్లను కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయాలనీ,రాజకీయ జోక్యం లేకుండా యూనివర్సిటీలకు వీసీలను నియమించాలనీ, యూనివర్సిటీలలో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలనీ పెంచిన కోర్సు ఫీజులు తగ్గించాలనీ మెడికల్ కౌన్సిలింగ్లో ఎం.బి.బి.ఎస్., బి.డి.ఎస్.లతోపాటు హోమియోపతి, ఆయుర్వేదిక్, యూనాని, నేచూరోపతి కోర్సులకు కూడా ఒకేసారి అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టాలి. గురుకులాలకు సొంతభవనాలు నిర్మించి, విద్యార్థులకు ప్రకటించిన మెనూ కచ్చితంగా అమలు చేయాలి. విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి. ప్రతి నియోజకవర్గ కేంద్రంగా స్పోర్ట్స్ స్కూల్‌ను ఏర్పాటు చేయాలి. పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించి ఖాళీగా వున్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలనీ, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలనీ కోరారు.



**ప్రజా సమస్యలను పరిష్కరించాలని ప్రజా దర్బార్ లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డిని కలిసి సమస్యలను విన్నవించుకుంటున్న ఉప్పల్ నియోజకవర్గ ప్రజల దృశ్యం.**
**- ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)**

# యువతే దేశానికి సంపద

### కేఎస్ పీపీ పట్టాల ప్రదానోత్సవంలో జస్టిస్ ఏ.కే.మిశ్రా



**వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు:** యువతే దేశానికి సంపద అని, వారు దేశ సమగ్రత, సానుభూతి, నైతిక నాయకత్వ సూత్రాలకు కట్టుబడి. ఉండాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్పర్సన్ జస్టిస్ అరుణ్ కుమార్ మిశ్రా అన్నారు. కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ తన రెండో పబ్బాల ప్రదానోత్సవ (గ్రాడ్యుయేషన్ డే) వేడుకను శుక్రవారం గీతం హైదరాబాద్ ప్రాంగణంలోని కిన్నెరా. సెమినార్ హాలులో ఘనంగా జరుపుకుంది.సంప్రదాయ ఆకడమిక్ ప్రొసెషన్లో ప్రారంభమైన ఈ వేడుక జాతీయ గీతాలాపన, జ్యోతి ప్రజ్వల నతో శ్రీకారం చుట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ అరుణ్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ, పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీలను అందుకుంటున్న విద్యార్థులను అభినందించారు. పబ్లిక్ పాలసీ యొక్క భవిష్యత్తును రూపొందించడంలో వారి పాత్ర, ప్రాముఖ్యత లను నొక్కి చెప్పారు. పబ్లిక్ పాలసీ ద్వారా న్యాయం, ధర్మం, ఉమ్మడి ప్రయోజనాలు కొనసాగించాలని, యువత తీసుకునే నిర్ణయాలు, వారు సమర్థించే విధానాలు, చర్యలు అసంఖ్యాక వ్యక్తుల జీవితాలపై తీవ్ర ప్రభావాలను కలిగి ఉంటాయని గుర్తుంచుకోవాలన్నారు. అందరికీ హక్కులను కల్పించడంలో భారత రాజ్యాంగం యొక్క పాత్ర, వివిధ కార్యక్రమాల ద్వారా విభిన్న వ్యక్తులను. భాగస్వాము లను చేయడంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ వేస్తున్న ప్రయత్నాలను ఈ సందర్భంగా జస్టిస్ మిశ్రా ఉటంకించారు. అర్థవంతమైన, ఉద్దేశపూర్వక జీవితాన్ని గడపడం ద్వారా తాము పనిచేస్తున్న సంస్థ, తమ కుటుంబంతో పాటు మాతృదేశానికి కీర్తి తీసుకురావాలని విద్యార్థులకు సూచిం చారు. గీతం అధ్యక్షుడు ఎం. శ్రీభరత్ తన అధ్యక్షేసన్యా నంలో పట్టభద్రులను అభినందించి, ముఖ్య అతిథిని సత్కరించారు. కౌటిల్యా డీన్ ప్రొఫెసర్ సయ్యద్ అక్బరుద్దీన్ ముఖ్య అతిథిని పరిచయం చేశారు. గీతం అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు కేఎస్ పీపీ విద్యార్థి అర్చన గుప్తాకు ప్రతిజ్ఞను అందజేయగా, ఆమె విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్య అతిథి నుంచి పెట్టాను అందుకున్న వారి పేర్లను కేఎస్ పీపీ డీన్. ప్రకటించారు. కాగా, గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్ అధికారిక ధ్రువీకరణలపై ఉప కులపతి ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం సంతకం తీసుకున్నారు. ఈ పట్టాల ప్రదానోత్సవంలో 25 మంది కేఎస్ పీపీ విద్యార్థులు స్నాతకోత్తర (పీజీ) డిగ్రీలను, అత్యుత్తమ ప్రతిభ కనబరచిన వారు బంగారు పతకాలను అందుకున్నారు. యనమంద్ర మల్లికార్జునరావు బంగారు పతకాన్ని ప్రణీత పుల్లను రాజు, ప్రియా భట్కర్ లు సంయుక్తంగా అందుకు న్నారు. అంతర మైత్రా డీన్ అవార్డును అందుకుంది. పబ్లిక్ పాలసీ మాస్టర్స్ ప్రోగ్రామ్ మొదటి ర్యాంకర్ గా ప్రణిత పుల్లంరాజు గీతం ప్రెసిడెంట్ పేరిట నెలకొల్పిన బంగారు పతకాన్ని అందుకున్నారు. తమ పిల్లలను వృత్తినిపుణులుగా తీర్చిదిద్దినందుకు తల్లిదండ్రులు కౌటిల్యా అధ్యాపక బృందానికి కృత్జతలు తెలియజేశారు. కేఎస్ పీపీ విద్యార్థి వినాయక శ్రీచైతన్య విద్యార్థులందరి తరపున తన స్పందనను తెలిపారు. వివరగా, కౌటిల్యా సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ కన్వల్ వందన సమర్పణతో ఈ పట్టాల ప్రదానోత్సవం ముగిసింది.

## కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం కృషి చేసిన అందరికీ కృతజ్ఞతలు: ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి మే 17(వాయిస్ టుడే):** చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుకై నాయకులు, కార్యకర్తలు, అలుపెరగకుండా శ్రమించారని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ బీఆర్ ఎస్ పార్టీ శ్రేణులకు అభినందనలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల ముగిసిన తదనంతరం కొండాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే ఆరె కపూడి గాంధీ వారి నివాసంలో మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంతో అత్యంత కీలకమైన ఓటు హక్కును బాధ్యతా యుతంగా వినియోగించుకున్న నియోజకవర్గ ఓటర్లతో పాటు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, నాయకులకు, కార్యకర్తలకు బీఆర్ఎస్ అభిమా నులకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన స్వల్ప కాలంలోనే పార్లమెంటు ఎన్ని కలు వచ్చినప్పటికీ తనకు అఖండ మెజార్టీ అందించటమే కాకుండా బీఆర్ఎస్ చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుకోసం నియోజ కవర్గంలో పార్టీ శ్రేణులు తామే అభ్యర్థిలా భావించి అలుపెరగకుండా శ్రమించారని ఎమ్మెల్యే గాంధీ అభినందిం చారు. రాజకీయ పరంగా ఎన్నో పరిణామాలు చోటు చేసుకున్నా నిజమైన నిఖార్సైన గులాబీ శ్రేణులెవరూ ఆత్మస్థైర్యం కోల్పోకుండా ప్రజా క్షేత్రంలో నిలబడి అవిరళ, నిర్విరామంగా కృషి చేసారన్నారు. పదేండ్ల కాలంలో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లటంలో, ఓటర్లను చైతన్య పరచటంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల కృషి స్ఫూర్తి దాయకమని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. కార్యకర్తలే ఎప్పటికయినా పార్టీకి బలమని, బలగమని గులాబీ సైనికులు ఈ ఎన్నికల ద్వారా మరోసారి నిరూపించారని ఈ సందర్భంగా నియోజకవర్గ, డివిజన్, కాలనీ, బూత్ స్థాయి నేతలు, మహిళా కార్యకర్తలకు ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముమ్ముందు ఎన్నికలలోనూ ఇదే స్ఫూర్తిని చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ పటేల్, కరీం, సాంబయ్య, పూర్ణ, అమినుద్దీన్, అహ్మద్, హర్షద్, జాఫర్, చారి, సాహెల్, జహీర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామిపై పరిశోధనలు చెయ్యాలి

### మాజీ స్పీకర్ మధుసూదనాచారి

### పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధోత్సవాలను అధికారికంగా నిర్వహించాలి

### బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్‌చారి

### ట్యాంక్ బండ్ పై ఘనంగా ఆరాధన ఉత్సవాలు.. భారీగా హాజరైన విశ్వకర్మలు



**సికింద్రాబాద్, మే 17 (వాయిస్ టుడే ప్రతినిధి):** విశ్వంలో జరిగే పరిణామాలను తన దివ్య దృష్టితో ముందుగానే తెలియజేసిన మహనీయుడు పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి అని శాసనసభ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. ఆయన జీవితం పై ప్రతి యూనివర్సిటీలో పరిశోధనలు చేసేందుకు ప్రోత్సాహకాలు అందించాలని కోరారు. శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి 331వ ఆరాధన మహోత్సవం విశ్వకర్మ ఫౌండేషన్ కన్వీనర్ అడ్లూరి రవీంద్ర చారి ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్యాంక్ బండ్ పై పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహానికి మధుసూదనాచారి, బీసీ కులా సంఘాల జేఏసీ చైర్మన్ కుందారపు గణేష్ చారి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధుసూదనాచారి మాట్లాడుతూ కాలజ్ఞానం బోధించి సకల జనుల హితం కోరిన గొప్ప సంఘ సంస్కర్త, భవిష్యత్ దర్శి శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి అని పేర్కొన్నారు. బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి మాట్లాడుతూ సమాజంలో ఏ వింత జరిగినా కాలజ్ఞానంలో బ్రహ్మం గారు ఎప్పుడో చెప్పారని ప్రజలు చర్చించుకోవడం గమనించదగిన విషయమన్నారు. అయితే ఆయనకు దక్కాల్సిన గౌరవం ఇప్పటికి దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన జీవిత చరిత్ర, చెప్పిన సత్యాలను పాఠ్యాంశాల్లో చేర్చాలని కోరారు. గ్రామ గ్రామాన వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహాలను ఏర్పాటు చేసి ఆరాధోత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లాల్ కోట వెంకటాచారి, మదన్మోహన్, మేడం శంకరాచార్యులు, మల్యాల కృష్ణమాచార్యులు, సుభాష్, రవీందర్ జితేందర్ సంకోజు రాఘవేందర్, శ్రీనివాస్ చారి, వీరశేఖర్, స్మిత కోటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మైక్రోస్మాల్ ఇండస్ట్రియల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు



**కూకట్ పల్లి మే 17(వాయిస్ టుడే):** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని పారిశ్రామిక వాడలో బాలానగర్ డివిజన్ పరిధిలోని మైక్రోస్మాల్ ఇండస్ట్రియల్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం శుక్రవారం సాయిబాబా ఫంక్షన్ హాల్ సాయి నగర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఇండస్ట్రియల్ అసోసియేషన్ ఏర్పాటు చేసి గత రెండు సంవత్సరాలు గడిచిందని, ప్రస్తుతం నూతన జనరల్ బాడీని సభ్యుల ఆమోదంతో నూతన బాడీని ఏర్పాటు చేశారు. గతంలో ఉన్న జనరల్ బాడీని బైలాస్ ప్రకారం గత బాడీని సభుల సమక్షంలో రద్దు చేశారు. అనంతరం ఆమోదిత సభ్యుల సమక్షంలో కూతన జనరల్ బాడీని ఏర్పాటు చేసుకుని నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ప్రెసిడెంట్ గా అంబటి సునీల్ కుమార్ ను ఎన్నుకున్నారు. అంతకుముందు ఎన్వీ రత్నం, గోపీనాథ్ మరియు బత్తుల శ్రీనివాస్ లను కొందరు ప్రపోజ్ చేశారు. దానికి అందరూ ఆమోదం తెలపగా సభ్యులందరూ ఆమోదించారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా బీబీవీ బాలాజీ, కోశాధికారిగా భాస్కర్ రావులు ఎన్నికయ్యారు. అదేవిధంగా ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా రాధాకృష్ణ, సత్యనారాయణ, ఎన్వీ రత్నం, బత్తుల శ్రీనివాస్, మోతిలాల్, అమరేశ్వర్ రావు తదితరులను కార్యవర్గ కార్యవర్గంలోకి తీసుకున్నారు.

## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి



**ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):** మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 331వ ఆరాధన మహోత్సవ సందర్భంగా ఆలయంలో పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, హెచ్ బీ కాలనీ ప్రధాన కూడలిలో ఉన్న స్వామీ వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఆరాధనలో పాల్గొన్నారు. కాప్రా సర్కిల్ విశ్వబ్రాహ్మణ సంఘం చైర్మన్ లక్ష్మీ నారాయణచారి, ప్రధాన సలహాదారులు పూసల బ్రహ్మాచారి, సత్యనారాయణ చారి, కేశవరం ఆంజనేయులు చారి, అధ్యక్షులు నూతలపాటి మల్లికార్జున చారి, ప్రధాన కార్యదర్శి సమ్మని మురళి చారి, గౌరవ అధ్యక్షులు కేతోజు శ్రీనివాస చారి, ఉపాధ్యక్షులు మునిగంటి రాంప్రదీప్, ప్రభాకర్ చారి, నాయకులు వసంత రావు, మల్లేష్ గౌడ్, నవీన్ గౌడ్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూంలను తనిఖీలు చేసిన ఏ ఆర్ ఓ.



**వరంగల్ ,17 మే 17, వాయిస్ టుడే ప్రతినిధి:** వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని లోక్ సభ ఎన్నికల ఈవీఎంలను భద్రపరచిన స్ట్రాంగ్ రూములను ఏ ఆర్ ఓ/ బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే శుక్రవారం తనిఖీ చేశారు. 15- వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 106 -వరంగల్ (తూర్పు) శాసనసభ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఈవీఎంలను స్ట్రాంగ్ రూములలో భద్రపరచగా సాధారణ తనిఖీలలో భాగంగా ఏ ఆర్ ఓ పరిశీలించారు.ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతా ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణ, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ, తదితర ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇట్టి కార్యక్రమం లో తహశీల్దార్ ఇక్బాల్ ఆర్ ఐ జలపతి రెడ్డి భద్రతా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆలయంలో నూతన సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన జంపన ప్రతాప్

**కంటోన్మెంట్, మే 17 (వాయిస్ టుడే ప్రతినిధి):** న్యూ బోయినపల్లి బాపూజీనగర్ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలను ఆలయ చైర్మన్. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిధిగా హాజరై ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భముగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ ఒక్క సీసీ టీవీ కెమెరా వందమంది కానిస్టేబుళ్లతో సమానమని అన్నారు. ఆలయాలు. వ్యాపార వాణిజ్య. ఇళ్లల్లో సీసీటీవీ తప్పనిసరి ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ముత్యాలమ్మ ఆలయంలో దాత అరుణ్ యాదవ్ . ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సంతోష్ శర్మ,. దుర్గయ్య. ,బండారి లక్ష్మణ్, కరణ్ సింగ్, కృష్ణ, అజిత్ కళ్యాణ్, కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్‌ను గెలిపించాలి




**తొర్రూరు, మే 17 వాయిస్ టుడే:** త్వరలో జరగబోయే ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లు కోరారు. కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి,పాలకుర్తి ఎమ్మెల్యే మావిడాల యశస్విని రెడ్డిల ఆదేశాల మేరకు శుక్రవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కెసిఆర్ వరి వేస్తే ఉరి అని మాట్లాడారని, ఆనాడు రైతులు వరి పంట పండిస్తే పట్టించుకోని బిఆర్ఎస్ నాయకులు నేడు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేయడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే రైతులు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతారన్నారు.ఆగస్టు 15 లోపు రైతులకు 2 లక్షల రుణమాఫీ అవుతుందన్నారు. ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వం పై చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మొద్దన్నారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి,1వ వార్డు కౌన్సిలర్ భూసాని రాము, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, కాంగ్రెస్ నాయకులు కందాడి అచ్చిరెడ్డి,నల్లమాస సమ్మయ్య, ధరావత్ సోమన్న,నల్లపు రాజు, దీకొండ మధు,సురేందర్,అరవింద్, రాంబాబు,మహబూబ్ రెడ్డి,జలగం వెంకన్న, కుమార్ యాదవ్, చంటి,వెలుగు మహేశ్వరి,తాటికాయలు రాణి, జాటోత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలకు పాల్పడు తున్న వ్యక్తులు అరెస్ట్

**నాలుగు బైకులను స్వాధీనం చేసుకున్న పోలీస్ సిబ్బంది**





**వరంగల్ మే 17, వాయిస్ టుడే ప్రతినిధి:** వరంగల్ మరియు హైదరాబాద్ లో మోటారు బైకులు చోరీకి పాల్పడిన ముక్కెర.జాన్ విల్సన్ ,సాయి చరణ్,.భూక్యా. ఆజాద్ ముక్కెర. అవినాష్ మేకల. హరికృష్ణ వసంతాపూర్ అనే వ్యక్తులను శాయంపేట పోలీస్ సిబ్బంది పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 4 బైకులు స్వా ధీనం చేసుకుని కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు .పరకాల ఏసిపి కిషోర్ కుమార్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వసంతపూర్ గ్రామానికి చెందిన ముక్కెర.సాయి చరణ్ అనే వ్యక్తి గత కొంతకాలం నుండి హైదరాబాదులోని బోడుప్పల్ లో ఉంటున్నాడు. ఆ ఏరియాలో నివాసం ఉండే భూక్య ఆజాద్ తో పరిచయం ఏర్పడింది. ఇద్దరు కలిసి సినిమాలకు షికార్లకు వెళ్తూ జలుసాలు చేస్తూ విలాసంతమైన జీవితం గడిపే వాళ్ళు. జల్సాలకు డబ్బులు లేకపోవడంతో ఆ ప్రాంతంలో ఇంటి ముందు ఉన్న బండ్లను దొంగలించి ఎవరికి అనుమానం రాకుండా వరంగల్ జిల్లా శాయంపేట మండలం వసంతపూర్ గ్రామంలో ఉన్న వారి బంధువులైన అవినాష్, హరికృష్ణ లకి దొంగలించిన బండ్లను ఇచ్చి వారితో ఇతరులకు అమ్మిపించి అట్టి డబ్బులు వాడుకునేవారు. ఇలా బోడుప్పల్ ప్రాంతం నుండి ఒక స్కూటీ, హొండా షైన్, పల్సర్ బైకులని చోరీ చేయగా శాయంపేట మండలం నుండి ఒక స్కూటీని దొంగ తనంచేసినట్లు చెప్పారు. వీరు నెలలో మొత్తం 4 బైకులు చోరీ చేసినట్లు వివరించారు. దొంగలను పట్టుకునేందుకు కృషి చేసిన శాయంపేట ఎస్సై ప్రమోద్ కుమార్, పోలీస్ కానిస్టేబుల్ సాధన్, ఖలీద్, నరేష్ పరకాల ఏసిపి కిషోర్ కుమార్, సీఐ రంజిత్ రావు ప్రత్యేకంగా అభినందించారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

**వరి ధాన్యం క్వింటాల్కు 500 బోనస్ ఇవ్వాల్సిందే**

**రైతులకు అండగా బిజెపి పార్టీ ఉంటుంది**

**జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహ రెడ్డి**




**ఇబ్రహీంపట్నం: మే17 (వాయిస్ టుడే):** రంగారెడ్డి జిల్లాలో అకాల వర్షాలు కురవడంతో కల్లాలలోని ధాన్యం తడిసి ముద్దయిందని, తడిసిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బిజెపి పార్టీజిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం కేంద్రంలో బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు జక్క రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, బిజెపి జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పాపయ్య గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాపయ్య గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వరి కోతలు ప్రారంభమై నెల 15 రోజులు గడుస్తున్న, రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ధాన్యం కొనుగోలు చేయకపోవడం విచారకరమన్నారు. ఒక పక్క రాష్ట్రంలో అకాల వర్షాలు పడడంతో కల్లాలలో ధాన్యం తడిసి ముద్దవుతుందని అన్నారు. వెంటనే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. డీసీఎంఎస్, ఐకెపిల ద్వారా ధాన్యాన్ని కొటుగోలు చేయాలని, ఇతర పాలకవర్గాలు ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేయకూడదని అన్నారు. క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామన్న ప్రభుత్వం మాట తప్పిందని, రైతులకు వరి ధాన్యానికి 500 రూపాయలు బోనస్ కల్పించే వరకు బిజెపి పార్టీ రైతుల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రైతులు హాయిగా కూర్చొని పెరుగన్నం తింటారని చెప్పారు. కానీ ఇప్పుడు పెరుగన్నానికి బదులు పురుగుల మందు అన్నం తినాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 6.28 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారని, ఈ లెక్కన సగం ధాన్యం కూడా కొనుగోలు చేయలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్రంలో కూడా అమలు చేయాలన్నారు. బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో రంగారెడ్డి జిల్లాను కూరగాయల జోనుగా ప్రకటిస్తామని తెలిపి నేటి వరకు కూడా అమలు చేయలేదని, రాష్ట్రంలో కరెంటు కోతలు అధికంగా పెరిగాయని రైతులకు నష్టం చేకూర్తుందని అన్నారు. రాష్ట్రంలో ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, సన్న వడ్లను కూడా ప్రభుత్వ కొనుగోలు చేయాలని, వ్యవసాయ శాఖ ప్రణాళికను వెంటనే తయారు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పోరెడ్డి నర్సింహారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు బూడిద నర్సింహారెడ్డి, నాయకులు అశోక్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వీసి, అధికారుల అనాలోచిత నిర్ణయాల వల్ల విదేశీ విద్యార్థుల బలి....?

**డబ్బు సమయం వృధా...? గమనించలేకపోతున్న అధికారులు**

**సికింద్రాబాద్ మే 17:** ప్రఖ్యాతిగాంచిన ఉస్మానియా విశ్వవిద్యాలయం ఈ మధ్యకాలంలో వీసి మరియు ఇతర ఉన్నతాధికారుల అనాలోచిత నిర్ణయాల వల్ల విశ్వవిద్యాలయం పేరు ప్రఖ్యాతలు భ్రష్టుపట్టేందుకు కారణాలు అవుతున్నాయి. ప్రస్తుతం కొనసాగుతున్న విసి రవీందర్ యాదవ్ పదవి చేపట్టినప్పటి నుండి తను తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాల వల్ల వివాదాలు తావిస్తున్నారని, ఒక పార్టీ కార్యకర్తల వ్యవహరిస్తున్నారని విద్యార్థులు ఉద్యోగులు గోడు వెళ్ళబోసుకుంటున్నారు. ముఖ్యంగా వీరి నిర్ణయాల వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతూ నష్టపోవాల్సి వస్తుంది. అధికారులు రాజకీయ నాయకులతో కుమ్మక్కై వారి స్వలాభం కోసం నిర్ణయాలు తీసుకోవడం వల్ల విద్యార్థులకు తీరనీ నష్టం జరుగుతుందనీ విద్యార్థులు వాపోతున్నారు. ఇటీవల కాలంలో ఓయూను క్లోజ్డ్ క్యాంపస్ గా చేయాలని నిర్ణయించిన వీసీ, ఓయు లోపల నుండి వెళ్తున్న రహదారిని మూసి, యూనివర్సిటీ స్థలం లో నుండి బైపాస్ రోడ్డు వేయాలని నిర్ణయం తీసుకున్న అధికారులు హుటాహుటిన ఆంధ్ర మహిళా సభ కళాశాల మరియు దాని పక్కన గల ఓయూ క్వార్టర్స్ నీ కూల్చి కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కొత్త రహదారి నిర్మాణానికి పూనుకున్నారు. ఈ విషయమై విద్యార్థులు,నాయకులు, ఆచార్యులు, వీసీ తీసుకున్న నిర్ణయం సరైనది కాదని, విసి నిర్ణయం వల్ల యూనివర్సిటీ స్థలాన్ని ఎక్కువగా నష్టపోవాల్సి వస్తుందని ఆ స్థలాల వెనుక గూడుపుఠాణి జరుగుతుందని విషయాన్ని న్యాయస్థానం వరకు తీసుకెళ్లి పనుల నిలుపుదలకై స్టే తీసుకొచ్చారు దీనివల్ల రోడ్డు పనులు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. అలాగే అధిక ఫీజుల పెంపు విషయంలో ప్రస్తుత విసి తీసుకున్న నిర్ణయం వల్ల ఎంతోమంది బడుగు బలహీనవర్గాల విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఆర్థిక స్తోమత లేని కుటుంబంలోని పిల్లలు చదువుకోలేక పోతారని అనేక విద్యార్థి సంఘాలు నాయకులు పోరాటాలు చేస్తూనే ఉన్నారు, ఈ మధ్యకాలంలో ఓయూ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్మించిన ఓయూ సెంటనరి పైలాన్ లోగో విషయమూ అనేక






సందేహాలకు దారితీసింది లోగో పై భాగం మద్యం సీసాను పోలిన ఉన్న గుర్తు విషయమూ, నిర్మాణానికీ అధికంగా ఖర్చు చేశారని, యూనివర్సిటీ అందుకుంటున్న విరాళాలని, యూనివర్సిటీ యొక్క డబ్బుని పక్కదోవ పట్టిస్తూ వృధా చేస్తున్నారని విద్యార్థులు విసి పై కమిషన్ వేయాలని ప్రభుత్వానికి వినతి పత్రాలు అందించారు. స్థానిక సెక్యూరిటీ సిబ్బందిని తొలగించి నాలుగు రెట్ల అధిక వేతనంతో కొత్త సిబ్బందిని నియమించి యూనివర్సిటీ నిధి నుండి నెలకి లక్షల రూపాయలు నిధులు వ్యర్థం అవడానికి కారణం ఈ వీసి నిర్ణయమని, యూనివర్సిటీలో నిర్మించ తలపెట్టిన పనులన్నీ ఒకే కాంట్రాక్టర్కు దక్కుతున్నాయన్న విద్యార్థులు, నాయకులు. ఈ సంఘటనలు అన్ని విసి మరియు అధికారుల అనాలోచిత నిర్ణయాల కారణంగానే అని కనబడుతుంది.

### విదేశీ విద్యార్థులకు తప్పని తిప్పలు..?

అధికారుల నిర్ణయాల వల్ల విదేశీ విద్యార్థులకు సైతం తిప్పలు తప్పేట్టుగా లేవు, యూనివర్సిటీలో స్వదేశీ విద్యార్థులు కాకుండా విదేశీ విద్యార్థులు కూడా చదువుకుంటారని అందరికీ తెలిసిన విషయమే వారి కోసం యూనివర్సిటీలో యూ ఎఫ్ ఆర్ వో అనే ప్రత్యేక విభాగం స్వదేశీ విదేశీ విద్యార్థులకు అందుబాటులో తెలిసిన స్థలంలో అందరికీ అగుపించేలా యూనివర్సిటీ మెయిన్ రోడ్ లో నెలకొల్పబడి ఉంది. ఈ విభాగాన్ని ఉన్న స్థలం నుండి మరియొక స్థలానికి తరలించాలని అధికారులు తీసుకున్న నిర్ణయం వల్ల విదేశీ విద్యార్థులకు తిప్పలు తప్పేట్టుగా లేవు, అధికారులు మెయిన్ రోడ్ లో గల విభాగాన్ని తీసుకెళ్లి రోడ్డు నుంచి దాదాపుగా ఒకటిన్నర కిలోమీటర్ల దూరంలో, లోపల గల ఓయూసిఐపి (ప్రస్తుత ఓ యు సి ఐ ఎస్) యొక్క భవనంలో కి మార్చాలని నిర్ణయం తీసుకున్నారు, ఈ నిర్ణయం వల్ల విదేశీ విద్యార్థులు చిరునామా దొరక్క అనేక ఇబ్బందులకు గురవుతారు, అలాగే రవాణా సౌకర్యం లేక ఆర్థికంగా కూడా నష్టపోవాల్సి వస్తుంది. మరియు యూనివర్సిటీ లోపల మొబైల్ సిగ్నల్సు సరిగా ఉండవు వీటన్నింటినీ వీసీ గాని అధికారులు గాని దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకోవాల్సిందని విద్యార్థులు వాపోతున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులను పలుమార్లు సంప్రదించాలని ప్రయత్నించిన అధికారులు స్పందించకపోవడం గమనర్హం. గతంలో వీసీ, అధికారులు తీసుకున్న నిర్ణయం వల్ల యూనివర్సిటీ మెయిన్ లైబ్రరీ మొదటి అంతస్తులో ఉండవలసిన ఐ సి ఎస్ ఎస్ ఆర్ లైబ్రరీ నీ ఓయూసిఐపి భవనంలోకి మార్చడం వల్ల విద్యార్థులు ఐ సి ఎస్ ఎస్ ఆర్ లైబ్రరీ లోకి రావడమే మానేశారు, భవనం మార్చిన రోజు నుండి లైబ్రరీలో విద్యార్థులే కనబడడం లేదు, అందుబాటులో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెయిన్ లైబ్రరీ లోనే అందుబాటులో గల పుస్తకాలతో గడుపుతున్నారు. వీటికి గల కారణం విభాగ భవనాలు గాని, సముదాయాలు గాని విద్యార్థులకు అందుబాటులో లేక ఎక్కడో మూలన ఉండడం మరియు విద్యార్థులకు ఆర్థిక, శారీరక పరంగా నష్టం వాటిల్లేలా ఉండడం వల్లే అని వీసి మరియు అధికారులు గమనించలేకపోతున్నారని విద్యార్థుల నాయకులు పలువురు వాపోతున్నారు.

## తెలంగాణ ధూంధాం కళాకారుడు పొట్టాల శివకుమార్‌కి స్వర్ణ నంది అవార్డు




జమ్మికుంట మే 17(వాయిస్ టుడే): తెలంగాణ ధూంధాం కళాకారుడు పోట్టాల శివకుమార్ స్వర్ణ నంది అవార్డు పురస్కారం అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన గాత్రంతో ప్రజలను చైతన్యం చేసినందుకుగాను, గోవిందా పూర్, వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన గాయకుడు పొట్టాల శివకుమార్ స్వర్ణ నంది అవార్డు అందుకున్నారు. హైదరాబాదులో నిర్వహించిన శ్రీ లంబోదర కర్చులర్ అకాడమీ వారు నిర్వహించిన పద కవిత పితామహుడు, తొలి తెలుగు వాగ్గేయకారుడు "శ్రీశ్రీశ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల" వారికి సంగీత, నృత్య నీరాజనం వారు జాతీయస్థాయి స్వర్ణ నంది అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నక్క అశోక్ (అంతర్జాతీయ కళాకారులు, ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ హోల్డర్, ఆస్కార్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్), పత్తిపాక మోహన్ (కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆఫీసర్ ఇంచార్జ్, సదరన్ రీజన నేషనల్ బుక్ ట్రస్ట్ భారత ప్రభుత్వం) మిరియం లైన్ బాబు (నేషనల్ చైర్మన్ ఫౌండర్ గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్) రాజ్ స్వరూప టాలీవుడ్ మక్చర్ అండ్ స్క్రిప్ట్ ఆర్ డైరెక్టర్ తదితరుల చేతుల మీదుగా అందుకోవడం జరిగింది.

## మార్చ్ ఏప్రిల్ వేతనాలు చెల్లించాలనీ వినతి పత్రం..

**ఏఐటీయూసీ ఎన్ హెచ్ ఎం**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా...**



**వరంగల్ మే 17, వాయిస్ టుడే ప్రతినిధి:** వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సందర్శించిన వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ ఆర్వి కర్ణన్ కి జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు రెండు నెలల పెండింగ్ వేతనాలు అనగా (మార్చ్ మరియు ఏప్రిల్) వేతనాలు వెంటనే చెల్లించాలని వినతి పత్రాన్ని ఏఐటియుసి ట్రేడ్ యూనియన్ నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. మరియు ఆర్.బీ.ఎస్.కె. డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ గుండా రవీందర్ ఏడు నెలల పి.ఆర్.సి ఏరియర్స్ ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. కమిషనర్ ఆర్వి కర్ణన్ ఇట్టి విషయమై మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా పరిష్కారం దిశగా జీతాలు చెల్లిస్తారని ఉద్యోగులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్. బి.ఎస్.కే. డాక్టర్స్ అసోసియేషన్ కోశాధికారి డాక్టర్ దుర్గాప్రసాద్, మేనేజర్ మేర్గు అనిల్ కుమార్ , ఎన్ హెచ్ ఎం రాష్ట్ర ఎగ్జిట్ కమిటీ మెంబర్ నుర సంపత్ కుమార్ , సైకాలజిస్ట్ ప్రశాంత్, ఫిజియోథెరపిస్ట్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
శనివారం, మే 18, 2024

# హరితహారం పచ్చని చెట్లు అగ్నికి ఆహుతి

**పచ్చగా పలకరించాల్సిన మేము అగ్నికి ఆహుతి. రక్షించండి రక్షించండి.**

**హరితహారం రోడ్లకి ఇరువైపులా కాలిపోతున్న చెట్లు. హరితహారం మొక్క వ్యధ.**



**వాయిస్ టుడేన్యూస్ చింతలపాలెం ప్రతినిధి. 17 మే 2024.** సూర్యాపేట జిల్లా చింతలపాలెం వార్తా కథనం. హరిత హారం మొక్కలం మేము పచ్చగా పలకరించాల్సిన మేము అగ్నికి ఆహుతి అవుతవుతున్న చూస్తున్న. అధికారులు. పచ్చదనానికి రక్షణ ఎక్కడ హరితహారం పై నిర్లక్ష్యపు నీడ రోడ్లకు ఇరువైపులా కాలిపోతున్న పట్టించుకోని అధికారులు హరితహారం పచ్చని చెట్టు అగ్నికి ఆహుతి అధికారుల నిర్లక్ష్యంతో పచ్చగా పెరగాల్సిన మేము. హరితహారం మొక్కల మేము అగ్నికి హోహుతి అవుతుంటే కనీస బాధ్యత లేకుండా చూస్తున్న అధికారులు ప్రతి సంవత్సరం హరితహారం పేరుతో మమ్ములను నాటుతున్న మాకు సంరక్షణ కల్పించటంలో శూన్యం. ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ రోడ్లకు ఇరువైపులా ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో మొక్కలను ఉపాధి హామీ పథకం ద్వారా వేల సంఖ్యలో మొక్కలు నాటటము పరిపాటిగా మారింది కానీ మా సంరక్షణ బాధ్యత మాత్రం గాలికి వదిలేస్తున్నారు

అదేవిధంగా మండలంలో అన్ని గ్రామాలలో మా పరిస్థితి ఇలాగే దర్శనమిస్తుంది ఇలా ప్రతి సంవత్సరం జరుగుతున్న పంచాయతీరాజ్ అధికారులు కానీ పట్టించుకోవడం లేదు.

అని మొక్కలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. మా హరితహారం చెట్ల సంరక్షణ బాధ్యతను పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం చేయడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల అన్ని గ్రామపంచాయతీలలో కార్ అండ్ బి రోడ్లకు ఇరువైపుల వేల సంఖ్యలో మమ్ములను నాటితే కనీసం వందల సంఖ్యలో కూడా బ్రతికే పరిస్థితి లేదు మాకు అని. ప్రతి సంవత్సరం వేల మొక్కలు నాటుతుంటే ఎన్ని మొక్కలు బతుకుతున్నాయో అధికారుల ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఆ మొక్కలు గా మేముప్రశ్నిస్తూ ఉన్నాము. ప్రభుత్వ అధికారులు జీతాలు తీసుకుంటూ. ఆయా శాఖల అధికారులు తమ విధులను ఎందుకు సక్రమంగా నిర్వహించరో. మా సంరక్షణ ఎందుకు చేపట్టారో మాకు అర్థం కావటం లేదు.. హరితహారం మొక్కల మేము మా వల్ల మీకు ఎన్నో ఉపయోగాలు ఉన్నా మమ్మల్ని గాలికి వదిలేస్తున్నారు వాతావరణం లో ప్రాణవాయువును పెంచడం పర్యావరణ సమతుల్యాన్ని కాపాడటం మా బాధ్యత. మీ ఆరోగ్యాలకు మేము భరోసా కల్పిస్తాం. మమ్ములను రక్షించండి మీ తరతరాల ఆరోగ్యాలను మేము రక్షిస్తాను మీరు తీర్చే గాలి స్వచ్ఛమైనదిగా మీరు తినే ఆహారం స్వచ్ఛమైనదిగా త్రాగే నీరు స్వచ్ఛమైనదిగా మీ ఆరోగ్యానికి మేము భరోసా కల్పిస్తాను మమ్ములను కాపాడండి మహాప్రభో అని మీ యొక్క మీ ఇంటి బిడ్డగా. మీ ఇంట్లో పెరిగే తులసి మొక్కగా కోరుతున్నాను.

**రక్షించు .రక్షించు .రక్షించు.**
**మీకోసం కష్టపడే మీ మొక్క**



## చనిపోయిన మెకానిక్ కుటుంబనికి ఆర్థిక సహాయం

**మానవత్వంతో ఆదుకోన్న తోటి మెకానిక్‌లు**

**వరంగల్ మే 17 వాయిస్ టుడే ప్రతినిధి:** ఈనెల 10వ తారీఖున రంగా సాయిపేట లోనీ తన మెకానిక్ షాప్ ముందు పని చేసుకుంటున్న అబ్దుల్ రవుఫ్ అనే మెకానిక్ వేగంగా వచ్చిన ద్విచక్ర వాహన ప్రమాదనికి గురై చనిపోయారు. మృతునిపై ఆధారపడి భార్య తల్లీ ఇద్దరు చిన్న కుమారులు ఉండడం తో తెలంగాణ అల్ టూ -విల్లర్ మెకానిక్ ఉపాధ్యక్షులు యండి జాఫర్ మరియు తన తోటి మెకానిక్ సహచరులు అందరూ కలిసి తమవంతు మానవతా సహాయంగా 60, వేల రూపా యలను లక్ష్మి పురం నవయుగ కాలనీ కీ వెళ్లి వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో తెలంగాణ అల్ -టూ విల్లర్ మెకానిక్ ఉపా ధ్యక్షులు యం.డి జాఫర్ వరంగల్ టౌన్ మెకానిక్‌లు ఫిరోజ్,అక్మాల్,సలీం ఇంతియాజ్,రాజు అజయ్ అంజాద్,వహిద్ అలీ, సందీప్, సోని పాల్గొన్నారు.

## గుండెపోటుతో రంగస్థలం నటుడు మృతి



**హుజురాబాద్ మే 17(వాయిస్ టుడే):** హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్య పల్లె గ్రామానికి చెందిన రంగస్థల నటుడు, సీనియర్ కళాకారుడు పోరెడ్డి శ్రీనివాసరెడ్డి (68) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. పెద్ద పాపయ్యపల్లి గ్రామంలో మొట్టమొదటిసారిగా శివరామకృష్ణ భజన మండలి స్థాపించి ఎంతోమంది కళాకారులను తయారు చేశారు అలాగే హైదరాబాదులో నటరాజ కళాకారుల సంక్షేమ సంఘం స్థాపించి దానికి అధ్యక్షునిగా కూడా పనిచేశారు. శ్రీనివాస్ రెడ్డి సాంఘిక పౌరాణిక రంగస్థలం కళాకారునిగా హుజురాబాద్ ప్రాంతంలోనే గాక రాష్ట్రస్థాయిలో ఎంతో ప్రసిద్ధి చెందారు. ఆయన అనేక ప్రభుత్వ కార్యక్రమాలలో అక్షర ఉజ్వల, అక్షరాస్యత నిర్మూలన, మూఢనమ్మకాల నిర్మూలన కోసం ఎన్నో రకాల నాటకాలతో ప్రజలను ఉత్తేజపరిచి చైతన్యం కలిగించిన గొప్ప నటుడు. శ్రీనివాస్ రెడ్డికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఆయన మృతి పట్ల గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ లతోపాటు మాజీ ప్రజాప్రతినిధులు, రంగస్థల కళాకారులు, సీనియర్ కళాకారులు తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## వడ్లతో కన్యకా పరమేశ్వరి చిత్రాన్ని రూపోందించి భక్తిని చాటుకున్న రామకోటి రామరాజు



**వాయిస్ టుడే మే 17( సిద్దిపేట జిల్లా ప్రతినిధి):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ కన్యకా పరమేశ్వరి మాత జయంతిని పురస్కరించుకొని అద్దాల మందిరం వద్ద అమ్మ వారి చిత్రాన్ని వడ్లను ఉపయోగించి 2రోజులు శ్రమించి అత్య అద్భుతంగా కన్యకా పరమేశ్వరి చిత్రాన్ని అపురూపంగా రూపొందించి ప్రత్యేక పూజలు జరిపి రామకోటి కార్యాలయం లో ఆవిష్కరించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భగవంతుణ్ణి సేవించుకోడానికి అనేక మార్గాలు ఉన్నాయన్నారు. నాలో ఉన్న ఆధ్యాత్మిక కలకు పదునుపెట్టి ఆ పరమాత్ముని చిత్రాలు ఎన్నో చిత్రించానన్నాడు. శాశ్వతమైన భగవ న్నామాన్ని ప్రతి ఒక్కరు స్మరించాలన్నారు. కన్యకా పరమేశ్వరి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరుంతెలుసుకోవాలన్నారు. వైశ్యుల కుల దైవం కన్యకా పరమేశ్వరి మాత అన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు రాజీనామా



**వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా మే.17:** నవాబు పేట్ మండలం బిఅర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నేత, మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు సి. మధుసూదన్ రెడ్డి రాజీనామా. పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన స్వయంగా ప్రకటించారు. బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినా కూడా ప్రస్తుతానికి ఏ పార్టీలో చేరడం లేదని, తన రాజకీయ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఏ పార్టీలో చేరాలో నిర్ణయించుకుంటానని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎం నర్సింహులు తెలియజేయునది ఏమనగా నేను బుజ్జి మధుసూదన్ రెడ్డి, శుక్రవారం టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్న ఇంతకాలం మీ ఆధ్వర్యంలో కొనసాగినందుకు మీరు అందించిన సహకారాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను

## ఈవీఎంను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా 17:** పాలమూరులో ఈ నెల 13న జరిగిన పార్లమెంట్ ఎన్నికల, పాలమూరు యూనివర్సిటీ నందు ఈవీఎం భద్రపరచిన స్ట్రాంగ్రూమ్ ల బందోబస్తును తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ హర్షవర్ధన్, ఐపీఎస్. భద్రతా ఏర్పాట్లు ఎప్పటి కప్పుడు 24/7 మూడంచెల భద్రతా నిఘా పెట్టాలని అలాగే సి సి కెమెరా అబ్జర్వేషన్ సక్రమంగా వుండేలా అధికారులకు ఆదేశాలు జారీచేసారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రాములు, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డిసి ఆర్.బి డి.ఎస్.పి రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపిదే విజయం

**ప్రశ్నించే గొంతుకను శాసనమండలికి పంపాలి.. ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతాం**

**ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశంలో బిజెపి పెద్దపల్లి ఎంపి వెంకటేష్ నేత, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర రావు**



**సూర్యాపేట జిల్లా (మే 17) వాయిస్ టుడే ప్రతినిధి:** పట్టభద్రుల ఎన్నికలలో బిజెపి బలపరుస్తున్న అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డిదే విజయమని, అందుకోసం సూర్యాపేట జిల్లాలోని బిజెపి కార్యకర్తలు ప్రణాళికతో పనిచేయాలని పట్టభద్రుల ఎన్నికల ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంఛార్జ్ , పెద్దపల్లి ఎంపి వెంకటేష్ నేత అన్నారు. శుక్రవారం సూర్యాపేట పట్టణంలో జరిగిన బిజెపి నాయకులు, కార్యకర్తల సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర రావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో అభివృద్ధి , సంక్షేమం పెద్దఎత్తున జరిగిందని అన్నారు. తెలంగాణలో గత ఒదేళ్ల కాలంలో 2500 కిలోమీటర్ల జాతీయ రహదారి విస్తరణ జరిగిందని చెప్పారు. భువనగిరి లో ఎయిమ్స్ ను కేంద్రం ఏర్పాటు చేసిందని అన్నారు. కరోనా సమయంలో పేదలకు అండగా నరేంద్ర మోడీ నిలిచారని, ఇప్పటికీ ఉచితంగా రేషన్ బియ్యం ఇస్తున్నారని అన్నారు. మోడి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రతి ఒక్క పట్టభద్ర ఓటరుకు వివరించాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో కష్టపడిన విధంగానే పట్టభద్రుల ఎమ్మెల్సి ఎన్నికలకు పనిచేయాలని అన్నారు. పార్లమెంటు ఎన్నికలలో పార్టీ కోసం ప్రచారం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర రావు మాట్లాడుతూ మొదటి ప్రాధాన్యత ఓటు బిజెపి అభ్యర్థికి వేయాలని, బ్యాలెట్ పేపర్ మీద ఒకటి అని తెలుగులో వ్రాయాలని చెప్పారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు బిజెపి కి పడేవిధంగా పనిచేయాలని అన్నారు. శాసనమండలి కి ప ప్రేమేందర్ రెడ్డి ని పంపిస్తే , నిరుద్యోగుల సమస్యలపై శాసనమండలిలో ప్రశ్నిస్తారని అన్నారు. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో పనిచేసే ఉపాధ్యా యులు, సిబ్బంది బిజెపి అభ్యర్థి కి ఓటు వేయాలని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కడియం రామచంద్రయ్య, కర్నాటి కిషన్, కెఎస్ రత్నం, రవి, లక్ష్మణ్, చంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## లింగంపల్లిలో ఘనంగా రేణుకా ఎల్లమ్మ బండారు ఉత్సవాలు..

**మక్తల్ మే 17 వాయిస్ టుడే ప్రతినిధి:** మఖ్తల్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో శుక్రవారం రేణుకా ఎల్లమ్మ బండారు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. బీజేపీ రాష్ట్ర నాయకులు బి.కొండయ్య, కాంగ్రెస్ నేతలు కుర్మయ్య గౌడ్, కుర్వ సంఘం నేతలు హాజరయ్యారు. సోమవారం బీరప్ప బండారు ఉత్సవాలు జరగనున్నాయని, పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి



**రామకృష్ణాపూర్ మే 17 (వాయిస్ టుడే):** కార్మికులు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపు నిచ్చారు ఆర్కే.పి ఓసి పి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం గోవిందరావు శుక్రవారం "మిషన్ లైఫ్" కార్యక్రమంలో భాగంగా ఆర్కే.పి ఓసి పిలో హరిత ర్యాలీ, మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని, తమ జీవనశైలి మార్చుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్కే పి ఓ సి మేనేజర్ సుధీర్, ఏఐటీయూసీ యూనియన్ ఆర్ కె పి బ్రాంచ్ సెక్రటరీ ఏ.ఆంజనేయులు, అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**బీజేపీ కిసాన్ మొర్చ జిల్లా అధ్యక్షుడు తిరుమల్ రెడ్డి**



**వాయిస్ టుడే మే 17( సిద్దిపేట్ జిల్లా ప్రతినిధి):** గజ్వేల్ నియోజకవర్గంలో వివిధ గ్రామాలలో కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సత్తు తిరుమల్ రెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను బీజేపీ కిసాన్ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సత్తు తిరుమల్ రెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ యార్డునూ సందర్శించి తూకం వేస్తున్న ట్రాక్లను, రైతులను అడిగి అక్కడి పరిస్థితి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తూకంలో అవ కతవకలు జరగకుండా అధికారులు చూడాలని కోరారు, అదేవిధంగా ఇటీవల కురిసిన వర్షాలకు ధాన్యం తడిసి ముద్దయిందని పంట నష్టంను అంచనా వేసి తక్షణ సహాయం ప్రభుత్వం అందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టినటువంటి ఫసల్ బీమా పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ బిజెపి కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు సంగం కరుణాకర్ , అసెంబ్లీ కో కన్వీనర్ బండారు మహేష్, సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మర్కంటి ఏగొండ, పాలకొల్లు వెంకటరామిరెడ్డి, సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ లంబ నాగ రాజు గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షులు ఆయిల మహేందర్, నాయని సందీప్, మైస విజయ్, సీనియర్ నాయకులు సిల్వేరు జనార్ధన్, నాగు ముదిరాజ్, నరేష్, నరేష్ సేటు కిసాన్ మోర్చ పట్టణ ఉపాధ్యక్షులు పోచమోళ్ల నరసింహులు, ఫోటోల లక్ష్మణ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తినే ఆహారంలో పురుగులు

**హొటల్ నిర్వాహకులపై చర్యలేక్కడ పట్టించుకోని సంబంధిత అధికారులు**



**షాద్ నగర్ /వాయిస్ టుడే /మే 17:** షాద్ నగర్ పట్టణంలోని పరిగి రోడ్డు లోని యమ్మీ హొటల్లో తినే ఆహారంలో పురుగులు వచ్చాయి.షాద్ నగర్ పట్టణానికి చెందిన ఓ వ్యక్తి భోజనం చేయడానికి పరిగి రోడ్డులోని యమ్మీ హొటల్ కు రాగ నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా తినే ఆహారంలో పురుగులు కనిపించడం జరిగింది. పేరుకు పెద్ద హొటల్ లాగా ఫోజులు ఇవ్వడం మంచి ఆహారం అందించని హొటల్లను మూసివేయాలని బోజన ప్రియులు డిమాండ్ చేస్తున్నారు ఇంత జరుగుతున్న నిబంధనలు పాటించని హొటల్ పై చర్యలు తీసుకోవలసిన సంబంధిత అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వివరించడంతో ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..

## ఎల్లమ్మ గుడికి గంట బహుకరణ చేసిన పోల్ సదానందం



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి గ్రామనికి చెందిన పోలు సదానందం సన్నాఫ్ వీరయ్య ఎల్లమ్మ గుడి దేవాలయానికి గౌడ సంఘ అధ్యక్షుడుతాళ్లపల్లి సదానందం గౌడ్ సమక్షంలోపెద్ద గంటను బహుకరించారు. ఆయన మాట్లాడుతూ సదానందం కుటుంబానికి ఆ తల్లి కృపతో అన్నివేళలా భోగభాగ్యాలు సమకూర్చాలని అన్నారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘ పెద్దలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.